శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బ్రహ్మోత్సవాల అనంతరం గోనుపల్లికి చేరుకున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి



పెంచలకోన(రాపూరు),మే7ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో బ్రహ్మోత్స వాల అనంతరం శ్రీ పెనుశల లక్ష్మీ నరసింహ స్వామి వారుతిరిగి పల్లకిపై కాలినడకన గోనుపల్లికి చేరుకున్నారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా గోనుపల్లి నుండి వెళ్లిన స్వామివారికి ఆలయ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం స్వామి వారి ఉత్స వ మూర్తులు పల్లకిలోగోనుపల్లికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గోనుపల్లిలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి స్వామి వారికి గోనుపల్లి గ్రామంలో గ్రామోత్స వం వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఒ కె.జనార్ధన్ రెడ్డి తదితరులున్నారు.

## కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి : ఆర్‌డిఒ




బుచ్చి మే 7 ప్రభాతవార్త అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామా క్షితాయి బ్రహ్మోత్స వాలు విజయవంతం చేయాలని నెల్లూరు ఆర్‌డిఒ మలోలి సూచించారు.జొన్నవాడ దేవ స్దానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు అధ్యక్షతన టూరిస్టు భవనంలో జరిగిన కో ఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ బ్రహ్మోత్స వాలలో పోలీసుల పాత్ర చాలా కీలకమైనదని చెప్పారు. త్రాగునీరు చాలా కీలకమైనదని భక్తులకు త్రాగునీరు సమస్య రాకుండా చూడాలని అన్నారు. అలాగే శానిటేషన్ బాగుండాలని దీనిపైన ఎంపిడిఒ నరసింహారావు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కళ్యాణ వేదికపైన ప్రోటో కాల్ ప్రకారం ఉండాలని చెప్పారు.తెప్పోత్స వం సమయంలో గజ ఈతగాళ్ళు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎంపిడిఒ నరసింహారావు మాట్లాడుతు బ్రహ్మోత్స వాలలో శానిటేషన్ ఇబ ్బందులు తలెత్తకుండా,త్రాగునీరు సమస్య రాకుండా చేస్తానని అన్నారు. అలాగే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎస్ఐ వీరప్రతాప్ మాట్లాడుతు బ్రహ్మోత్మవాలలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి ఏటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేస్తామని అన్నారు.అనంతరం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో బ్రహ్మోత్స వాలు విజయవంతంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.కళ్యాణానికి ఎమ్మెల్యే కుటుంబసమేతంగా వస్తున్నట్లు చెప్పారు. అన్నిశాఖల అధికారులు బ్రహ్మోత్స వాలు విజయవంతం అయ్యేందుకు పూర్తి స్ధాయిలో కృషి చేయాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో , ఆలయ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు,ప్రధానార్చకులు గంగా ప్రసాద్, డిప్యూటి తహసిల్దారు విజయకుమార్ ఎస్ఐ వీరప్రతాప్,ఆలయ ట్రస్టుబోర్డు మెంబర్లు తిరువాయిపాటి నందకుమార్, బుచ్చి ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, నగర ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,ఎం శివకుమార్, సర్పంచ్ పెంచలయ్య,పలుశాఖల అధికారులు పాల్గోన్నారు.

## కోవూరుకు మణిహారం ఈ రహదారి



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు ప్రాంతంలో 62.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ పనులకు ఆదివారం భూమి పూజా కార్యక్రమం చేపట్టడం జరిగిందని నేషనల్ హైవే డీఈ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ప్రోత్సాహం, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో ఈ పనులు మంజూరు కావడం జరిగిందన్నారు. మొత్తం 9 నెల కాల వ్యవధిలో ఈ పనులు పూర్తిచేయాల్సి ఉండగా పనులు పొందిన కాంట్రాక్టర్ 6 నెలల్లోనే ఈ నిర్మాణ పనులు పూర్తిచేసేలా దృఢ నిశ్చయంతో ఉన్నాయన్నారు. గతంలో విపరీతమైన రద్దీ ఉన్న ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగాయన్నారు.కడప నుంచి కృష్ణపట్నం వరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ రహదారి నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోవూరు ప్రజలకు ఈ రహదారి ఒక మణిహారంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇందుకు మాజీ మంత్రి అనిల్‌కుమార్ ఇచ్చిన చొరవ , కోవూరుఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో ఈ నిర్మాణ పనులు మంజూరు కావడం జరిగిందన్నారు. స్థానిక జాతీయ రహదారి నుంచి వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు చేయడం కాకుండా సెంట్రల్ లైటింగ్‌తో పాటు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే జాతీయ రహదారి నుంచి నెల్లూరు వైపుకు ప్రయాణం సులువు అవుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కాంట్రాక్టర్ పంకజ్‌రెడ్డి, రవికుమార్ సోదరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న కోటంరెడ్డి సోదరులు



నెల్లూరు కార్పొరేషన్,మే7,ప్రభాతవార్తనెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజాకార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.విగ్రహ మహోత్స వ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.అంతకుముందు స్వామివారిని దర్శించుకునికోటంరెడ్డి సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అమంచర్ల గ్రామపెద్దలు,స్థానిక గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం



ఉలవపాడు,మే7,ప్రభాతవార్తశ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్ర హో త్స వాల్లో భాగంగా ఆది వారం ఉదయం 10గంటలకు వేణుగోపాల స్వామి వారికి క ళ్యాణ మహోత్స వం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5గంటల నుండి రుక్మిణి సత్యభామ సమేతవేణుగోపాల స్వామిరధోత్స వం వైభ వంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉలవపాడు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీలక్ష్మీనర్సింహస్వామి కళ్యాణవైభోగం







**వింజమూరు,మే7ప్రభాతవార్త:** వేదమంత్రాలు... మంగళవాయిద్యాలు.... ముత్యాల తలంబ్రాలు... నమోనారసింహా నమోనమో స్మరణల మధ్య నల్ల గొండ్ల లక్ష్మీనర్సింహస్వామి శ్రీదేవి, భూదేవి ల కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఆదివారం నల్లగొండ్లలో దేవదేవేరుల పెళ్ళి ఘట్టాన్ని వీ క్షించేందుకు వేలాదిమంది భక్తులు విచ్చేశారు. ఉభ యకర్తలు నంబూరి మనోజ్ - శ్రీలత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ధర్మకర్త అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి దంపతులు , ఆలయ ఇఒ మల్లిఖార్జునరెడ్డి ల పర్యవేక్షణలో స్వా మివారికి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను కొండపైకి తీసుకెళ్ళారు. వేదపండి తు లు ఉత్స వ విగ్రహాలను అందంగా అలంకరించి దిగు వనున్న కొండపైకి తీసుకువచ్చారు. అనంతరం ఎదు రుకోలు ఉత్స వాన్ని నిర్వహించారు. అగ్నిహోమం, ఉక్త హోమం నిర్వహించారు. కళ్యాణోత్స వ ఘ ట్టాన్ని వేదపండితులు వివరించారు. టిటిడి ఉప న్యాసకులు ఉపన్యాసం భక్తులను ముగ్ధుల్ని చేసింది. టిటిడివారు ఆలపించిన అన్నమయ్య కీర్తనలు ఎం తగానో భక్తులను అలరించాయి. స్వామివారి, అమ్మ వార్లను గోత్రాలు చెప్పి కన్యాదానం నిర్వహించారు. శుభముహూర్తంలో మాంగళ్యధారణ గావించారు. స్వామివారి కళ్యాణ విశిష్టతను వేదపండితులు భక్తులకు వివరించారు. శ్రీవారి కళ్యాణోత్స వం సంద ర్భంగా తిరుమలతిరుపతి దేవస్థానం ఆగమపం డి తులు డాక్టర్ శ్రీనారాయణం తనూజ్ విష్ణువర్ధ నా చార్యులు , ఆగమ అధ్యాపకులు వెంకటశేషా చా ర్యులు , వి.కృష్ణశర్మ , ఆకిల రవిప్రసాద్, శ్రీనివా సాచార్యులు , ప్రధానార్చకులు పరంకుశం సత్యనారాయణాచార్యులు స్వామివారి కళ్యాణ ఘట్టాన్ని వివరించారు. అనంతరం వేదమంత్రాలతో నేత్ర పర్వంగా కళ్యాణఘట్టాన్ని పూర్తిచేశారు. కళ్యా ణాన్ని తిలకించేందుకు ఎపి పోలీస్ హౌసింగ్ కార్పో రేషన్ ఛైర్మెన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి-శిరీష దం పతులు , మాజీ ఎమ్మెల్యే కంభం విజయరా మిరె డ్డి-అనసూయమ్మలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, అంకినపల్లి శివశంకర్‌రెడ్డి-నీలవేణి, ఆలయధర్మకర్తల మండలి సభ్యులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, భో గిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రూపినేని వెంకటర త్నం నాయుడు, జి.పెంచలమ్మ, జి.రాములమ్మ , ఇ.శ్రీ వాణి, మాజీ ధర్మకర్త లెక్కల చినకొం డారెడ్డి- లక్ష్మీకాంతమ్మ, సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల, ఎంఎ టిసి సభ్యురాలు ఉంటా రత్నమ్మ పాల్గొన్నారు.

## కోనలో బ్రహ్మోత్సవాల ద్వారా శ్రీవారికి రూ.68,26,940 రాబడి

పెంచలకోన(రాపూరు),మే07ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిర్వహించిన బ్రహ్మోత్స వాలద్వారా రూ.68,26,940 రాబడి వచ్చిట్లు ఆల య ఛైర్మన్,ఇఒలు చెన్ను తిరిపాల్ రెడ్డి, కోవూరు జనార్ధన్ రెడ్డిలుతెలిపారు.

ఆదివారం వారు మా ట్లాడుతూ బ్రహ్మోత్స వాల సందర్భంగా తాత్కాలిక హుండీల ద్వారా రూ.24,26,782లురూ.25 టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.49,575లు,రూ.100 దర్శనం ద్వారా రూ.3,45,400లు,తలనీలాల టిక్కెట్లవిక్రయం ద్వారా రూ.4,02,850లు,స్వామి వారి ప్రసాదాల విక్రయం ద్వారా రూ.18,10, 395, స్వామి వార్లకళ్యాణం చదివింపుల ద్వారా రూ.1,23,938, తాత్కాలిక అంగళ్ళు ద్వారా రూ. 16,68,000లు చొప్పున మొత్తం రూ.68 ,26,940 వచ్చినట్లు తెలిపారు. ఇంకా శాశ్వత హుండీలు లెక్కించవలసి వుందని వారు తెలిపారు.

## శ్రీసుబ్రహ్మణ్య అమ్మవారి సహిత అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట



**వింజమూరు, వే7ప్రభాతవార్త:** వింజమూరులోని మద్దూరు పాపిరెడ్డి నగర్‌లో శ్రీ వేదగాయత్రి అయ్య ప్పస్వామి ఆలయంలో యంత్ర విగ్ర హ, ధ్వజస్థం భం, శిఖరకలశ ప్రతిష్ట మహోత్స వాన్ని వైభవంగా నిర్వ హించారు. ఆదివారం హంపి పీఠాధిపతి శ్రీవి రూపాక్ష విధ్యారణ్య స్వా మి ఆశీస్సులతో గణపతి పూజ ,లోహమాన్యాశ రత్నన్యాసం, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభ, భింభ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. సూత్రసందానం, జీవనాశ్యం, ప్రాణప్రతిష్ట, కళాణ్యా సం, విప్లదేను కన్య, అగ్నిదర్ప, కుంభానిదర్శనం, కుసుమాంబలి, మ హాకుంభాభిషేకం, పూర్ణాహుతి, శాంతికళ్యాణం, పూజాహారతి కార్యక్ర మాలను నిర్వ హించారు. శ్రీవిఘ్నేశ్వర, సుబ్రహ్మణ్య అమ్మవారి విగ్రహాలకు ప్రాణప్రతిష్ట అనంతరం శ్రీవిరూపాక్షి విద్యారణ్య స్వామి మూల విరాట్ శ్రీఅయ్యప్ప స్వా మి కి ప్రాణ ప్రతిష్ట చేయించారు. వేదగాయత్రి, వేద నర్సింహ, వేద సర స్వతి యాగాలు జరిపారు. భక్తులు అధిక సం ఖ్యలో హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాల ను సాయిభ రధ్వాజశర్మ ,శివసాయిశర్మ, భవాని శంకర్‌శర్మ,శ్రీకాంత్‌శర్మలు నిర్వ హించా రు.మధ్యాహ్నం భక్తులకుఅన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

# ఎన్నికలకోసం ఎదురు చూస్తున్న ప్రజలు : బొల్లినేని




**కలిగిరి, మే 7, ప్రభాతవార్త;** వైసిపి ప్రభుత్వం పాలనలో విసిగిపోయిన ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా!అని ఎదురు చూస్తున్నారని ఉదయగిరి తెలుగుదేశంపార్టీ ఇన్చార్జీ యబొల్లినేని వెంకట రామారావు తెలిపారు. టియన్‌యస్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిని మద్యంవద్దు,,ఉద్యోగం ముద్దు అనే కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న బొల్లి నేని విలేఖర్లతో మాట్లాడుతూఅధిక ధరలతో రైతులు కోలుకోలేని ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎప్పు డూలేనంతగా మద్యందరలు పెంచినారని, కరెంట్ చార్జీలు మూడింతలు పెరిగి ప్రజల రక్తాన్ని పిండు తున్నారన్నారు.నిత్యావసర ధరలో ఆకాశంలో న్నా యని ప్రజలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లు లేక ,పండిన పంటను కొనే నాదుడేలేక అల్లా డుతున్నారన్నారు. వేసినపంటలు కొనే నాదుడులేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. అకాలవర్షంతో తడి సిన దాన్యాన్ని కొనేవారులేక రైతులు పలు ఇబ్బం దులు దుతున్నారన్నారు. ఉదయగిరి నియోజక వర్గంలో ఎక్కడిసమస్యలు అక్కడే ఉన్నాయని తాను నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు ప్రజలు బాబురావాలి. ఎన్నికలు జరగాలిఅని తమ ఎదుట చెబుతున్నారన్నారు. తాముకూడా నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల సమస్యల్ని తెలుసుకుంటూ వారిలో ధైర్యాన్నినింపుతున్నాన్నారు.ఎప్పుడు ఎన్ని కలు వచ్చినా చంద్రబాబు సియం అవడం తధ్య మన్నారు.అకాల వర్షాలతో తూర్పుగోదావరి జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి తా డేపల్లి దాటి బయటకు రాలేదన్నారు.చంద్రబాబు అదికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా రైతుల కోసంపంటపొల్లో సైతం పర్యటించి రైతులకు తగు ధైర్యం చెబుతున్నారిని బొల్లినేని తెలిపారు. అలాంటి నాయకుడిన్ని 24లో ముఖ్యమంత్రిచేస్తామని ప్రజలు ఘంటాపదంగా తెలుపుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలోటియన్ ఎప్ మండల అధ్యక్షులు మదన్,బొగ్గవరపు వేణు,గంజ్జం రాగవేంద్ర,తోకల కొండయ్య,కాకి ప్రసాద్,పేరేచర్ల సుబ్బారావు, చీమల తాతయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్న్ ఛానల్‌కి సాగునీరు విడుదల



బుచ్చి మే 7 ప్రబాతవార్తకనిగిరి రిజర్వాయర్ నుం డి ఈస్ట్రన్ చానల్‌కి ఇరిగేషన్ డి.ఇ.ఇ మదు రెం డో కారు పంటకు సాగునీరు విడుదల చేశారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశా లతో సాగునీరు విడుదల చేసినట్లు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా డి.ఇ.ఇ మదు మాట్లాడుతు రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచిం చారు.కాలువలన్ని పూర్తి స్దాయిలో మరమ్మత్తులు చేసి వున్నాయని ఎక్కడైనా కాలువలు మరమ్మత్తులు చేయాల్సి వుంటే తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చేపడుతామని ఆయన తెలిపారు.ఆయన



## 56వ సారి రక్తదానం చేసిన ఆర్టీసి ఉద్యోగి రవికుమార్



**కావలి, మే 7 ప్రభాతవార్త:** కావలి ఆర్టీసి డిపో మేనేజర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కె.రవికుమార్ 56వ సారి రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఆదివారం కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో 56వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగి రవికుమార్ స్వయం ప్రేరణతో మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుంటారన్నారు. నేత్రదానం, అవయవదానాలపై అవగాహన కల్పిస్తుంటారన్నారు. పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు, ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలు పంపిణీ చేస్తారన్నారు. కరోనా కష్టకాలంలో ఢిల్లీకి చెందిన సులభ్‌కాంప్లెక్స్ కార్మికులను దత్తత తీసుకొని ప్రతి రోజు వసతి కల్పించిన సేవాతత్పరుడు రవికుమార్ అని కొనియాడారు. రవికుమార్ కుమారుడు వెంకట చిరంజీవి తండ్రి బాటలో పయనిస్తూ 6వ సారి రక్తదానం చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. వారిద్దరిని రెడ్‌క్రాస్ సిబ్బంది సత్కరించారు.ఈ కార్యక్రమంలో మధుసూర్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం



**కావలి, మే 7 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించాలని కోరుతూ కావలి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కుంతూరు శ్రీనివాసులు కావలి టు కాణిపాకం సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కావలి పట్టణ నడిబొడ్డున వున్న అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని కాణిపాకం వినాయక స్వామి ఆశీస్సుల కోసం సైకిల్ యాత్ర చేపట్టినట్లు శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మిత్ర బృందం ఎస్.కె.చానా, ఎస్.కె.బాదుల్లా, నజీర్, సాహీర్, షఫి, జిలాని, గౌస్‌బాషా, యజ్దాని, కరీముల్లా, జీరా, సల్మా, రహీం, సాధిక్, మస్తాన్, సుమన్, తదితరులు పాల్గొని సైకిల్ యాత్ర ద్విగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.

## ప్రమాద బాధితుడికి బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ



**కావలి, మే 7 ప్రభాతవార్త:** కావలి ముసునూరు ఇందిరమ్మ కాలనీలో నివసిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికే పరిమితమైన వినీత్‌కు కావలి పట్టణ అతిథి హోటల్ నిర్వాహకుడు అర్వపల్లి నాగరాజు, సృజన దంపతులు బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ దంపతులు పెళ్లి రోజును పురస్కరించుకొని ఆదివారం కావలి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ద్వారా నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ చేసి ప్రశంసలు పొందారు. బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్సాహంగా సాగుతున్న జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని చర్చి రోడ్డు ప్రాంతంలో యు. శ్యామ్ బాబు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. జిల్లా నలుమూలల నుంచి 30 జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. జిల్లా నలుమూలల ఉంచి ఈ పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

## 'ముంతా'వివాహ వేడుకలకు హాజరైన 'బొల్లినేని '



**వింజమూరు,మే7ప్రభాతవార్త:** వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో జరిగిన ముంతా శ్రీనివాసులు -కరిమా కుమారుడు డాక్టర్ హని హర్షవర్ధన్-డాక్టర్ చంద్రకళ వివాహ వేడుకలకు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ , నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు హాజరయ్యారు. నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే బొల్లినేని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీనివాసులుయాదవ్, కోడూరు నాగిరెడ్డి, కాకి ప్రసాద్, గురజాల వెంకటరమణయ్య, పాములపాటి మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదిస్తున్న టీడీపీ నేతలు



**వలేటివారిపాలెం మే 7 ప్రభాతవార్త :** మండలంలోని పోకూరు వాస్తవ్యులు వడ్లమూడి వెంకటరావు,ఆదిలక్ష్మి కుమారుడు రాకేష్ వివాహం ఆదివారం లక్ష్మివిగ్నేశ్వరితో జరిగింది. ఈ వివాహానికి తెదేపా నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు యువనాయకులు ఇంటూరి రాజేష్ మరియు కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావులు హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నూకవరం శ్రీహరితోపాటు పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

# కావలి పట్టణం పాతవూరులోని 'వేములు' నివాసంలో చోరీ

### 5 సవర్ల బంగారు నగలు, 25 వేలు నగదు అపహరణ





**కావలి, మే 7 ప్రభాతవార్త:** కావలి పట్టణంలో దొంగలు వరుసగా చోరీలు చేస్తూ ప్రజల్ని, వ్యాపారస్తుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఇళ్లకు, షాపులకు తాళాలు వేసినా, ఇంట్లో నిద్రిస్తున్నా దొంగలు ఏ మాత్రం భయపడకుండా వారి పని వారు చేసుకుంటూ కావలి పోలీసులకు పదేపదే సవాళ్లు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి పట్టణం పాతవూరు ఈతముక్కల వారి వీధిలో నివసిస్తున్న వేముల మల్లిక్, నవీనలు ఇంటికి తాళాలు వేసి తిరుమలకు వెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టారు. బీరువా తాళాలు తీశారు. బీరువాలో వున్న గుడ్డలన్ని క్రిందపడేసి చిందరవందర చేశారు. బీరువాలో వున్న దాదాపు 5 సవర్ల తూకం పైబడిన బంగారు నగలు, 25 వేల రూపాయల నగదు దొంగలు అపహరించారు. ఉదయాన్నే ఈ ఇంటిని చూసిన వారు తిరుమలకు సమాచారం అందజేశారు. బాధితులు లబోదిబోమన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణానికి పాతవూరు కూడా ప్రధాన ప్రాంతమే. ఒక్కసారిగా ఈ చోరీ వార్త ఆ ప్రాంతంలో కలవరం రేపింది. పట్టుమని 23 రోజులు కాకముందే ఐదు చోరీలు పట్టణాన్ని అతలాకుతలం చేసింది. కావలి పట్టణ బృందావనం హౌసింగ్ కాలనీలో వస్త్ర వ్యాపారి చక్కా సూరి నివాసంలో యజమానులు నిద్రిస్తుండగా దొంగలు జొరబడి భారీ స్థాయిలో చోరీ చేసి జిల్లాలోనే సంచలనం సృష్టించారు. ఈ సంఘటన నుంచి తేరుకోకముందే కావలి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో రౌండ్‌దిక్లాక్ జనసంచారం కల్గిన ట్రంకురోడ్డులో మూడు షాపుల తాళాలు దొంగలు పగులగొట్టారు. ఈ చోరీలు వ్యాపారస్తుల్ని దడపుట్టించాయి. ఇటువంటి తరుణంలో పాతవూరులో దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. 23 రోజుల్లో జరిగిన ఈ వరుస చోరీలు పోలీసులకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. కావలిపై దొంగలు పంజా విసిరారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దొంగల ఆటకట్టించాలని ప్రజలు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

# వైసిపి పాలనలో అవినీతి,అక్రమాలపై బిజేపి ఛార్జ్ షీట్



**రాపూరు,మే07ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి జరిగిని అవినీతి,అక్రమాలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఛార్జ్ షీట్ దాఖలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి వెంకటగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జ్ యస్.యస్.ఆర్ నాయుడు కోరారు. ఆదివారం రాపూరుకు సమీపంలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న తెలుగుగంగ అతిథి గృహంలో ఆయన మండల స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ ఛార్జ్ షీట్ కార్యక్రమం మే నెల 7వ తేది నుండి 10 వ తేది వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబందించి మూడు దశలలో చార్జ్‌షీట్ దాఖలు పక్రియ వుంటుందని తెలిపారు. రాష్ట,జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వంపై అభియోగాలు కేవలం ఆరోపణలతో వుండరాదని, ఒక ఆరోపణ చేసినప్పుడు అందుకు సంబందించిన సాక్ష్యాలను సేకరించాలన్నారు. అసెంబ్లీ స్థాయిలో చార్జ్ షీట్ సంబందిత పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. చార్జ్ షీట్ దాఖలకు ముందు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.శక్తి కేంద్రం, మండల స్థాయిలో ఏర్పాటు చేసుకోని 7వ తేది నుండి 10 వ తేది వరకు అభియోగ పత్రాల స్వీకరణ పేరుతో ఒక పెట్ట్టలు ఏర్పాటు చేసుకోని ఆ వేదిక వద్ద నాయకులు,కార్యకర్తలు అందుబాటులో వుండి వివరాలు సేకరించాలన్నారు. మండల స్థాయిలో జరిగిన అవినీతి,అక్రమాల వివరాలను స్థానికంగా వున్న అవగాహన మేరకు సేకరించాలన్నారు. సేకరించిన అబియోగాలను అసెంబ్లీ నియోజకవర్గం వారిగా జిల్లా స్థాయిలో ర్యాలీగా వెళ్లి 16వ తేది జిల్లా కలెక్టర్ వద్ద, ఏస్పీ కార్యలయాలలో ఈ అభియోగ పత్రాలు సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దూడల పెంచలయ్య, పార్టీ నాయకులు సామర్ల జయసింహా వెంకట రత్నం, కృపావతి, శివ నాగరాజన్,వెంకట రమణయ్య, సందీప్ తదితరులున్నారు.

# ఆర్థికసాయం అందిస్తున్న కాకర్ల



**వింజమూరు,మే7ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని గ్రామాల్లో ఉన్న పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారిని గుర్తించి వారికి ఆర్థికసాయమందిస్తున్న నిత్యసేవకుడు, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ ఆదివారం మండలంలోని నందిగుంట గ్రామంలో ఎస్సీ కాలనీలోని పొంగి రత్నమ్మ కుటుంబంలో ముగ్గురు మతిస్థిమితం లేని పిల్లలకు 20వేల రూపాయల ఆర్థికసాయాన్ని సురేష్ అందజేశారు. జువ్విగుంటపాళెంలో కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థికసాయమందజేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య, క్రిస్టియన్ మైనార్టీ కార్యవర్గ సభ్యుడు బూదాల లక్ష్మణ్, టిడిపి సీనియర్ నాయకులు గంగపట్ల వెంగయ్య, ఓబయ్య, కార్యవర్గ సభ్యుడు గంగపట్ల వెంగయ్య, నందిగుంట ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల సాల్మన్, టిడిపి రైతు గ్రామ అధ్యక్షుడు గంగపట్ల వెంకటరమణయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి గంగపట్ల వెంకటశేషయ్య, గ్రామకమిటీ కార్యవర్గ సభ్యుడు బూదాల ప్రసాద్ , చెంచుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న చిన్నపిల్లలకు ఉచిత కంటి వైద్య శిబిరం



**కావలి, మే 7 ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని క్రిస్టియన్‌పేట 3వ లైన్‌లో వున్న శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో ఈ నెల 9వ తేది చిన్న పిల్లలకు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ వైద్యశాల ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. 2 నెలలు, 3 నెలల వయసు పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నై డాక్టర్ వసుమతి వేదాంతం నేత్రాలయ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. 2 నెలల నుంచి 3 నెలల పిల్లలకు బరువు తక్కువ, రోజులు తక్కువ కల్గిన పిల్లలకు కంటి చూపు వుందా, లేదా అన్న విషయాలపై రెటీనా టెస్ట్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. తెల్లరేషన్‌కార్డు వున్న వారికి వీలైనంత తక్కువ ఖర్చుతో లేజర్ ట్రీట్‌మెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కావలి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యాకుసుమం లక్ష్మీ శ్రీనిధికి అభినందన మందారమాల



**జలదంకి,మే7,ప్రభాతవార్త:** జలదింకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల పదవతరగతి విద్యార్థిని పులిగుంట లక్ష్మీ శ్రీనిధి మండల టాపర్‌గ నిలవడంపై ప్రశంశల వర్షం కురుస్తుంది.581 మార్కులు సాధించిన వైనం ఆమె అంకితభావానికి నిదర్శనంగ కొనియాడుతున్నారు.రైతుకుటుంభ నేపద్యంలో తండ్రి అనా రోగ్యం,బిడ్డల పోషణకై తల్లి పడుతున్న తపనను పంటిబిగువునపట్టి మొక్కవోని దీక్షతో అత్యుత్తమ ప్రతిభకనపరచివిధం ఎంతగానో కొనియాడదగ్గదని అందరు శ్లాఘిస్తున్నారు.ఈనేపద్యంలో ఈఆణిము త్యాన్ని ఆదివారం పాఠశాల ప్రధానోపాద్యాయుడు కొండారెడ్డితోపాటు ఉపాద్యాయిని ఉపాద్యాయులు ఘనంగ సత్కరించి భుజం తట్టి ప్రోత్స హించారు. భవిషత్‌లో మరింత ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి తల్లీ అంటూ ఈచదువుల తల్లిని వారు ముద్దాడారు.మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి,పాఠశాల విద్యాకమిటి చైర్మన్ దగుమాటి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు బొకేలు అందజేసి కన్న తల్లి,దండ్రులు,చదువుచెప్పిన గురువులకు చదివిన పాఠశాలకు మంచిపేరుతెచ్చిన శ్రీనిధి పైచదువులలో మరింతగ రాణించి భవితకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.

# మద్యపాన నిషేదమే సమాజానికి గొప్ప సంక్షేమపదకం



**నెల్లూరుటౌన్,మే7,ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పాలకులు సంపూర్ణ మద్యపాన నిషేదం, మత్తుపదార్దాల నిషేదం విధించినపుడే సమాజానికి గొప్ప సంక్షేమపదక మౌతుందని గాంధీదేశం సోషల్‌వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్తాపక నిర్వాహక అధ్యక్షులు ఆర్.ఆర్ గాంధీనాగరాజన్ పేర్కొ న్నారు. సంపూర్ణ మద్యపాన నిషేదంమ త్తుపదా ర్థల నిషేదం విధించాలని డిమాండ్‌చేస్తూ ఆయన నెల్లూరులోని గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రారంబించిన రిలేనిరాహారదీక్షలు విజయవంతంగ ఆదివారంమూడవరోజుకు చేరుకున్నాయి.ఈదీక్ష ఎండలోను వానలోను విరామం లేకుండ దీక్ష విరమణ వరకు కనీసం మంచినీళ్ళుకూడ తీసుకోకుండ నాగరాజన్ కఠోర దీక్షను చేస్తుండడం గమనార్హం.దీక్షవద్ద గంధీనాగరాజన్ మాట్లాడుతు ప్రజల స్పందన వివిద రాకాలుగ వుందని ఇది చాలాగొప్ప ప్రయత్నమని ఒమహిళ చెప్పడంమరోవ్యక్తి మీరు మీప్రయత్నం సరేగాని మీఆరోగ్యపరిస్తితి చూడండంటు మరికొందరు చెప్పడం జరిగిందన్నారు.ఈసమాజాన్ని మర్చడం మీవల్ల అవుతుంద అనేవ్యాఖ్యాలుకూడ వచ్యాయన్నారు.అంబేద్కర్ మాటల్లో భోదించు,సమీకరించు,పోరాడు అని చెప్పారని వాటిని అమలుచేసే ప్రయత్నం తాను చేస్తున్నానని అన్నారుట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఎన్ శివరంజని,రాష్ట్ర అధ్యక్షురాలు బంగారు భారతి మరికొందరు దీక్షకు సంఘీభావం తెలిపారని ఈదీక్షలో చిన్నారులు కూడసహకరిస్తున్నారని వారందరికి కృతగ్నతలు తెలిపారు.

## చిక్కుల్లో చిక్కుకున్న 2,661 ఎకరాల భూములకు విముక్తి

**బిట్రగుంట, మే 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం చూపేలా ఇచ్చిన ఉత్తర్వుల మేరకు బోగోలు మండలంలో సుమారు 2 వేల 661 ఎకరాలకు విముక్తి కలగనున్నది. దీంతో మండలంలో సుమారు వెయ్యి మందికి పైగా లబ్దిదారులు ప్రయోజనం పొందనున్నారు. కావలి నియోజకవర్గంలో 7 వేల ఎకరాలకు పైగా చుక్కల భూములు వున్నాయి అయితే వీటిని విక్రయించడానికి గానీ బాంకుల్లో తనఖా పెట్టుకోవడానికి అవకాశం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్డ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వీటివి విముక్తి లభించేలా ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నెల 12వ తేదిన కావలి నియోజకవర్గంలోని కావలి పట్టణానికి విచ్చేయనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతులకు చుక్కల భూముల నుండి విముక్తి కలిగించేలా పత్రాలు అందజేయనున్నారు. దీనిపై బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చుక్కల భూమి సర్వే నెంబరులో ఎవరు ఆధీనంలో వుంటే వారే ప్రయోజనం పొందేలా ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది.

## మాకు పియం కిసాన్ వర్తింపజేయండి

**బిట్రగుంట, మే 7 ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద ప్రతి ఏట మూడు విడతలుగా అందిస్తున్న 6 వేల రూపాయల నగదును మాకు కూడా వర్తింపజేయాలని 2019 ఫిబ్రవరి నుండి క్రయవిక్రయాలు చేసుకొని పాస్‌బుక్కులు పొందిన రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం 2019 ఫిబ్రవరి ముందు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పియం కిసాన్ యోజన కింద మూడు విడతలుగా ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారు. 2019 ఫిబ్రవరి తదుపరి క్రయవిక్రయాలు చేసుకున్న రైతులకు కేవలం సియం కిసాన్ యోజన మాత్రమే వారు పొందుతున్నారు.

## 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి



**బుచ్చి మే 7 ప్రభాతవార్త:** కరెంటు చార్జిలు పెంచారు..... ఇసుక ధరలు విఫరీతంగా పెరిగిపోయాయి. గ్రామాలలో అభివృద్ధి శూన్యం....నిత్యావసర సరుకులు పెంచారు...వైసిపి ప్రభుత్వ విధానలతో ప్రజలు విసిగి పోయివున్నారని రానున్న సార్వత్రిక ఎన్నికలలో 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మినగల్లు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర సరుకులు ఇష్టానుసారంగా పెంచారు. విద్యుత్ చార్జిలు విఫరీతంగా పెంచారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు బ్రతకడమే కష్టమైపోయిందని ఆయన విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనపైన ప్రజలు విరక్తి చెంది వున్నారని అన్నారు. ప్రజలు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయని అన్నారు. సదరన్ ఛానల్ బ్రిడ్జి కూలిపోయి రెండు సంవత్సరాలు అయినా పట్టించుకోలేదని గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొని వచ్చారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి శూన్యం, రాష్ట్రంలో కల్తి మద్యం విచ్చలవిడి అమ్మకాలు చేస్తు కోట్ల రూపాయాలు దోచుకుంటున్నారని అన్నారు. ఇసుక దోపిడి మధ్య తరగతి ప్రజలు నిర్మాణాలు చేయాలంటే హడలిపోతున్నారు. టిడిపి హయాంలో ఇసుక ఉచితంగా ఇచ్చారు. వైసిపి హయాంలో అంతాదోపిడియేనని ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య ,జిల్లా టిడిపి రైతువిభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, బండ్లకొండయ్య, సురేష్‌రెడ్డి, నాగరాజు, మైనార్టీనాయకులు అక్తర్, వింజం మహేష్‌నాయులు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అల్లూరు సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి




**నెల్లూరుటౌన్, మే7, ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒకమహోజ్వలశక్తియని శ్రీరామరాజు చారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ పేర్నపాటిశ్రీరామరాజు అన్నారు. ఆదివారం నెల్లూరు నగరం బి.వి నగర్‌లోని శ్రీరామరాజు చారిటబుల్‌ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగనిర్వహించారు. అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలువేసి ఘననివాళులర్పించారు. ఈసందర్భంగ శ్రీరామరాజు మాట్లాడుతు నిరక్ష్యరాస్యులు, నిరుపేదలు, అమాయకులైన అనుచరులతో చాలాపరిమిత వనరులతో బ్రిటీష్‌సామ్రాజ్యమనే మహాశక్తిని డీకొన్న మహావీరుడు అల్లూరి సీతారామరాజని వివరించారు. విశ్రాంతఉపకార్మిక కమీషనర్ డాక్టర్ రాచపాళెం రఘు మాట్లాడుతు సాయుధపోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని భావంతో అందుకోసం సీతారామరాజు తన ప్రాణాలను అర్పించిన మహాయోధుడని ఆయన దేశంకోసం చేసిన సేవల్ని ప్రశంశించారు. ఈకార్యక్రమంలో గౌతమబుద్ధ వాకర్స్ వ్యవస్థాపక అద్యక్షుడు ఆరవ రాయప్ప, శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరి కె.మురళీమోహన్‌రాజు, అల్లూరి రాజేష్‌రాజు, ట్రస్ట్ సభ్యులు ఎం.రామయ్య, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి ఉత్సవాలు

**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమత్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో నాగవల్లి పత్రాలతో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ ఉత్సవలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మద్దూరు శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వాములు ఉన్నారు.



## శారదా నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**కందుకూరు, మే7, ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని ప్రముఖ వైద్యశాల శారదా నర్సింగ్‌హోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. పాముూరు రోడ్డులోని ఆ వైద్యశాలలో జరిగిన వైద్యశిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. మూడవ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ గుండవరపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలోప్రత్యేకంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 100మందికి పైగా ఈ వైద్యశిబిరానికి వచ్చారు. వారికి ఉచిత వైద్యపరిక్షలతోపాటు మందులను ఉచితంగా అందజేశారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 30మంది రక్తం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ పేదప్రజలకు అందుబాటులో వైద్యసేవలు అందించడానికి తమ వైద్యశాల ఎల్లవేళలా సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమం శివాజీ ఘూమార్టు అధినేత గుండవరపు నరసింగ రావు ప్రారంభించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ బ్రహ్మణి, వెంకట శివాజీ తదితరులు హాజరైయ్యారు.

## నేత్రదానానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో ఉన్న దివంగత రఘురామ్‌రెడ్డి సతీమణి శారదమ్మ ఆదివారం మృతిచెందారు .కుటుంబ సభ్యుల ఆలోచనల మేరకు సుభాష్ సేవా సంఘం ఆధ్వర్యంలో శారదమ్మ రెండు నేత్రాలను అంధత్వ నివారణ సంస్థకు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ శారదమ్మ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నారని, మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ లాలేష్, మోటివేటర్ బాలాజీ సింగ్, తదితరులు ఉన్నారు.

## సాంప్రదాయబద్దంగా భూమి పూజ



కోవూరు, మే 7 ప్రభాతవార్త : కోవూరులోని పడుగుపాడు ప్రాంతంలో 62.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ పనులకు ఆదివారం భూమి పూజా కార్యక్రమం ఆదివారం సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలు చేపట్టి జేసీబీతో నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపధ్యక్షుడు నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, కాంట్రాక్టర్ పంకజ్‌రెడ్డి, రవికుమాం ̄మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు పర్వీన్, తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు అడ్డాగా ఆంధ్ర




**నెల్లూరు మే 7, ప్రభాతవార్త–వైద్యం:** జగన్ అధికారాన్ని చేపట్టిన నాలుగేళ్ళలో మాదక ద్రవ్యాలకు అడ్డాగా ఆంధ్రప్రదేశ్‌ని మార్చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని.రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్.సాబిర్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ దొడ్డపనేని.రాజానాయుడు ఆరోపించారు. ఆదివారం నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ ఆదేశాలు మేరకు మద్యం వద్దు ఉద్యోగాలే ముద్దు అన్న నినాదంతో నెల్లూరు రూరల్ పరిధిలోని వేదాయపాలెం సెంటర్లో నల్లపరెడ్డి.శ్రీనివాసులురెడ్డి విగ్రహం వద్ద నుండి బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వరకు నిరుద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య, సాబిర్‌ఖాన్, రాజానాయుడులు మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని డ్రగ్స్ మయం చేసేశాడని, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని అధికారంలోకి వచ్చిన నిరుద్యోగులను నిలువునా ముంచేశాడన్నారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధిపథంలో నడుస్తున్న రాష్ట్రం నేడు రూ.10వేల కోట్లు అప్పుల్లోకి నెట్టేశాడని వెల్లడించారు. జగన్ సంక్షేమం పేరుతో దొంగబట్లను నొక్కుతూ ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. జగన్ ప్రమాణ స్వీకారం చేసినాటి నుండి రైతులు, నిరుద్యోగులు, బడుగు, బలహీనవర్గాల వారు సంతోషంగా లేరన్నారు. ఏపీలో యువతను మాదక ద్రవ్యాలకు బానిసలుగా మార్చేశాడని వారు మండిపడ్డారు. యువత ఉద్యోగాల కల్పనలో జగన్ తీవ్రంగా విఫలమైయ్యారన్నారు. జిల్లా మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డి పదే పదే చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతారని, ఇకనైనా గోవర్ధన్‌రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని వారు హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి, మన్నెం.పెంచలనాయుడు, కంటే.సాయిబాబా, అల్లాబక్షు, శివాచారి, జలదంకి.సుధాకర్, పూడి.ఆనంద్‌బాబు, అస్లం, ఖదీర్‌దావూద్, ప్రసాద్‌నాయుడు, అనిల్‌బాబు, ఉయ్యాల.జగన్మోహన్, కందిరాజు.వెంకటసుబ్బరాజు, బాలసిద్ధయ్య, నవీన్, బాలకృష్ణయాదవ్, ఇలియాస్, మునాఫ్, అస్లాం, ఇజ్రాయెల్, అఫ్జల్, హరీష్, బి.ప్రమీల, మిర్చి.రవి, వెంకటశేషు, పెంచలయ్య, సింహాద్రి, రమేష్‌నాయుడు, ఆసిఫ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ప్రవాసభారతీయుల ఆర్థికసాయం



మర్రిపాడు, మే7ప్రభాతవార్త: పడమటి నాయుడుపల్లి కి చెందిన టైలర్ షేక్ హుసేన్‌బాషా గత నెలలో బ్రెయిన్ స్ట్రోక్‌కి గురై కాళ్ళు, చేతులు చచ్చుపడిపోయాయి. ఈ విషయాన్ని ఉపాధ్యాయుడు ఇస్మాయిల్ ద్వారా తెలుసుకున్న ప్రవాసభారతీయుడు డాక్టర్ ఓబులురెడ్డి ఆయన సోదరులు శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ కేశవరెడ్డిలు స్పందించి వైద్యులతో మాట్లాడి అత్యవసర వైద్య చికిత్సఅందేలా కృషి చేశారు. వైద్య ఖర్చులకు 25వేల రూపాయలను ఆదివారం సుజాతమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బంకా శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాసులురెడ్డి ఫోన్‌లో మాట్లాడుతూ తమ ప్రాంతంలో చదువులో చక్కగా రాణిస్తూ స్థోమతలేక చదువుకోలేని విద్యార్థులకు, వైద్యపరంగా ఇబ్బందులకు గురయ్యే వారికి తమవంతు సహాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటామన్నారు. హుసేన్‌బాషా కుటుంబానికి రాబోయే రోజుల్లో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇస్మాయిల్, విజయభాస్కర్‌రెడ్డి, కలిశెట్టి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోండి



**నెల్లూరు మే 7, ప్రభాతవార్త–వైద్యం:** ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు.నాగసాయిసూరి కోరారు. అల్లూరి.సీతారామరాజు 100వ జయంతిని పురస్కరించుకుని జాతీయ అల్లూరి.సీతారామరాజు యువజన సంఘం, సి, పి, పి, హెచ్, పి, డబ్ల్యూ, ఎ ఆధ్వర్యలో ఆదివారం నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయంలోని వృద్ధుల ఆశ్రమ ఆవరణలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన ఆర్థోపెడిక్స్ వైద్యులు డాక్టర్ పి.అశ్విన్‌కుమార్, ఆకాష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీవిద్య, మాధవ్ డయాబెటిక్ సెంటర్ టెక్నీషియన్స్ శేషు, మురళి వారి సౌజన్యంతో మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం నాగసాయిసూరి మాట్లాడుతూ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాల్లో కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ప్రధానంగా చాలామంది మందులు వాడే విషయంలో అలసత్వాన్ని ప్రదర్శిసారని, అలాంటి వాటికి తావు ఇవ్వకుంగా వైద్యులు సూచించిన మందులు సూచించిన విధంగా వాడి అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవచ్చన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీఎంపీ సభ్యులు అక్కడ వృద్ధులు, పిల్లలకు బిస్కట్లు, చాక్లెట్లు అందచేశారు. ప్రముఖ న్యాయవాది పి.రమాదేవి, విశ్రాంత ఎఎస్ఐ మహబూబ్‌బాషా, పిహెచ్‌పి జిల్లా నాయకుడు శాఖవరపు.వేణుగోపాల్, నరసాపురం.ప్రసాద్, ఉప్పలపాటి.రామదాసు, జి.పెంచలయ్య, వై.సత్యనారాయణ, ఎ.రాజశేఖర్, ఆశ్రమ నిర్వాహకుడు సుందరం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన బిసి బాలికల ,బాలుర హాస్టల్స్‌విద్యార్థులు

**సంగం మే 7 ప్రభాతవార్త:** పదోతరగతి పరీక్షలలో తమ హాస్టల్స్ విద్యార్దినులు ఉత్తమ ఫలితాలు సాధించారని సంగం బిసి హాస్టల్ సంక్షేమాధికారిణి మల్లేశ్వరమ్మ తెలిపారు. సంగం బాలికల వసతి గృహంలో 12 మంది విద్యార్దిను పరీక్షకు హాజరుకాగా 11 మంది పాస్ అయ్యారు. అందులో 5 వందలు పైన 4 గురుకి వచ్చాయి. జె హనీషా 532 మార్కులు సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే రేవూరు హాస్టల్ 18 మంది పరీక్షకు హాజరు కాగా 18 మంది పాసు అయినట్లు ఆమె తెలిపారు. సిహెచ్ అంకమ్మ అనే విద్యార్దిని 524 మార్కులు సాధించడం జరిగిందని అన్నారు. అనంతసాగరంలో 18 మంది పరీక్షలు వ్రాయగా 18 మంది పాసు అయ్యారు. అనంతసారగం బాలుర వసతి గృహంలో షేక్ నాయబ్ అనే విద్యార్ధి 575 మార్కులు సాధించడం జరిగిందని తెలిపారు. అలాగే 5 వందలపైన ముగ్గరికి వచ్చినట్లు తెలిపారు. జిల్లా బిసి వేల్ఫేర్ అధికారి వై.వెంకటయ్య, ఎబిసి డబ్ల్యూ శ్రీదేవి విదా ్యర్దులను అభినందించనట్లు ఆమె తెలిపారు.

## కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



**ఉదయగిరి మే 7 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని చెంచలబాబు అతిధి గృహంలో టిడిపి మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.చెంచలబాబుయాదవ్ మాట్లాడుతు రాష్ట్రంలో కక్షసాధింపు ప్రభుత్వ నడుస్తుందని ఈ ప్రభుత్వం వలన ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. కక్షసాధింపు వలన అమరరాజా బ్యాటరీ కంపెనీ పక్క రాష్ట్రానికి తరలిపోయిందని అక్కడి ప్రభుత్వం 9 వేల 5 వందల కోట్లతో ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చి ఆదరించిందని తెలిపారు. రాష్ట్రం నుండి వివిధంగా కంపెనీలు తరలి వెలుతుంటే యువత భవిష్యత్తు అందకారం అవుతుందని ఆయన తెలిపారు. ఇలాంటి పరిస్థితులు మారాలంటే టిడిపి నాయకుడు నారాచంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రి కావాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో వేసవి, వినోదం,విజ్ఞానం



**బుచ్చి మే 7 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో వేసవి వినోదం, విజ్ఞానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు లింగంగుంట కృష్ణారావు ప్రారంభించారు. ఈకార్యక్రమం కరస్పాండెంట్ నేతనూతల శ్రీదర్ ఆద్వర్యంలో నిర్వహించారు. విద్యార్దులకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 15 రోజులు పాటు వేసవి, వినోదం, విజ్ఞానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా విద్యార్దులకు విజ్ఞానం, వినోదం లభిస్తాయని అన్నారు. ఈక్యాంపులో 43 మంది విద్యార్దులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సైన్స్ ప్రయోగాలు తయారీ, నేర్పడం, చిత్రలేఖనం, చదరంగం, కా ్యరమ్ బోర్డు నేర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ వెంట్స్‌కి సహకరించిన సికె దాస్ అకాడమికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## వైసిపి పాలనలో గిరిజనుల అభివృద్దికి జగన్‌రెడ్డి మొండిచేయి




**కావలి, మే 7 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వ పాలనలో సియం జగన్‌రెడ్డి గిరిజనులకు ఒరగబెట్టిందేమి లేదని వారిపై దాడులు చేస్తూ వారి జీవితాలను చిద్రం చేస్తున్నారని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశాంతంగా వున్న ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యల్ని సృష్టించిన ఘనత జగన్‌దేనన్నారు. గిరిజనులపై దాడులు పెరిగాయన్నారు. అభద్రతా భావంలో గిరిజనులు వున్నారన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ఈ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పాలన్నారు. తెలుగుదేశం పాలనలో గిరిజనులకు రుణాలు, మరబొట్లు, ఎన్నో రకాలైన ఉపాధి కల్పించారన్నారు. ఎన్నో పథకాలు గిరిజనులకు వర్తింపజేశారన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే గిరిజనుల అభివృద్ధి పథకాలన్ని రద్దు చేశారన్నారు. ఎస్టీల పొట్టకొడుతున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో గిరిజనులను ఆదుకునే తెలుగుదేశం పార్టీకి పట్టంకట్టాలన్నారు. గిరిజనులకు అండగా వుండే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నారా చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన బాధ్యత ఎంతైనా వుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొగిలి కల్లయ్య మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎస్టీలను గాలికొదిలేశాడన్నారు. వారంటే ఎందుకంత చిన్నచూపో అర్ధం కావడం లేదన్నారు. వైసిపి దుష్టపాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరికలు చేశారు. గిరిజనులు ఈ రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి ఎస్టీ నాయకులు ఆవుల సురేష్, పోట్లూరి వెంకటేశ్వర్లు, రావూరి రాధమ్మ, టి.అనూరాధ, మొగిలి విజయ్‌కుమార్, మొగిలి సుబ్రమణ్యం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడలో గ్రందిస్ మిని ఫంక్షన్ హాల్ ప్రారంబోత్సవంలో పుట్టా



**బుచ్చి మే 7 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని గ్రందిస్ మిని ఫంక్షన్ హాల్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ఆయన సతీమణికౌన్సిల్ లక్ష్మీకాంతమ్మ దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.గ్రంధిస్ మిని పంక్షన్ హాల్,వసతి రూమ్స్ అధినేత గ్రంధి వెంకటేశ్వర్లు,సుప్రియలను (శ్రీవెంకటేశ్వర ఆయిల్ ట్రేడర్స్ బుచ్చిరెడ్డిపాళెం) ఆయన ఆశీర్వదించారు.శ్రీవీర వెంకట సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్బంగా పుట్టా దంపతులను వారుశాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.ఈ సందర్బంగా పుట్టా మాట్లాడుతు జొన్నవాడలో ఇటువంటి మిని ఫంక్షన్ హాల్, ఏసి,నాన్ ఏసి గదులతో ప్రారంబించడం అభినందనీయమని అన్నారు.భక్తులకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గోన్నారు.

## జొన్నవాడలో శివయ్య విగ్రహా నిర్మాణానికి 20 లక్షలు బండి వేణుగోపాల్‌రెడ్డి విరాళం



**బుచ్చి మే 7 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో పెన్నానది ఒడ్డున ఉన్న పరమేశ్వరుడి విగ్రహం వరదలకు నదిలో ఒరిగిపోయింది.ఈ విషయమై ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు పారిశ్రామికవేత్త,సేవా తత్పరుడు బండి వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.దీనికి స్పందించిన ఆయన నూతన శివుని విగ్రహాప్రతిష్టకు 20 లక్షల రూపాయాలు చెక్కును చైర్మన్ పుటా ట సుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లకు అందించారు.ఈ సందర ్బంగా కామాక్షితాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పదవ తరగతి ఫలితాల్లో బిసి వసతి గృహ విద్యార్థుల హవా

**కావలి రూరల్, మే 7 ప్రభాతవార్త** 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో కావలి డివిజన్ బిసి వసతి గృహాలలోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. 185 మంది విద్యార్థులకు గాను 90 మంది ప్రథమ శ్రేణిలో, 37 మంది ద్వితీయ శ్రేణిలో, 15 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని కావలి డివిజన్ సహాయ బిసి సంక్షేమాధికారి సుధాకర్ తెలిపారు. ఇందులో 15 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. 569, 564,560,535,519, 500 మార్కులతో ఆరు మంది దుత్తలూరు వసతి గృహ విద్యార్థులు ముందంజలో వున్నారు. 555,523,500 మార్కులను కొండాపురం వసతి గృహ విద్యార్థులు దక్కించుకున్నారని తెలిపారు. ఉదయగిరి బిసి హాస్టల్ విద్యార్థులు 517,515 మార్కులు, అయ్యవారిపల్లి హాస్టల్ విద్యార్థులు 510, వరికుంటపాడులో 529 మార్కులు, కాకొల్లువారిపల్లిలో 510, వింజమూరు బిసి హాస్టల్‌లో 551 మార్కులు సాధించి డివిజన్ స్థాయిలో 77 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. జిల్లా బిసి సంక్షేమాధికారి వెంకటయ్య సూచనలు, నిరంతర పర్యవేక్షణ, హాస్టల్ వెల్ఫేర్ అధికారుల కృషి, విద్యార్థుల పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు, వసతి గృహ సంక్షేమాధికారులకు అభినందనలు తెలిపారు. కావలి డివిజన్‌లోని వసతి గృహాలలో 3 నుండి 10వ తరగతి వరకు ఉచిత ప్రవేశానికై జూన్ మొదటి వారంలో ప్రారంభం జరుగుతుందని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ఎన్‌సిసి క్యాడెట్స్ ర్యాలీ




**కావలి రూరల్, మే 7 ప్రభాతవార్త** కావలి ముసునూరు టోల్‌ప్లాజా సమీపాన వున్న ఆర్‌ఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో జరుగుతున్న ఎన్‌సిసి క్యాడెట్ల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ముసునూరులో ర్యాలీ నిర్వహించారు. స్థానికులకు ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే నష్టాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఎన్‌సిసి క్యాడెట్స్ వివరించారు. వీధులలో వుండే ప్లాస్టిక్‌కు సంబంధించిన వస్తువులను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానికుల నుండి మంచి స్పందన కూడా వచ్చింది. రాబోయే రోజుల్లో ప్లాస్టిక్‌కు సంబంధించిన వస్తువులను వాడమని ప్రతినబూనారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనింగ్ ఆఫీసర్ సమాల్, ఎన్‌సిపి అధికారులు హరీష్‌రెడ్డి, జావీద్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్యాంప్ కమాండెంట్ సునీల్‌కుమార్, సుబేదార్ మేజర్ రాజేష్‌కుమార్, ఎన్‌సిసి క్యాంప్ చీఫ్ ఆఫీసర్ బాలబ్రహ్మాచారి, ఎన్‌సిసి అధికారులు వెంకటేశ్వర్లు, సౌజన్య, జయరాం, శ్రీపతి ప్రసాద్, ప్రదీప్‌లు పర్యవేక్షించారు. శిక్షణా కార్యక్రమంలో ఫైరింగ్, డ్రిల్, యోగ తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

## వశిష్టలో నూరుశాతం ఫలితాలు



కోవూరు, మే 7 ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశరని పాఠశాల కరస్పాండెంట్ రాధికారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన 11 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఎస్. ప్రణతి 579, కె. హేమశ్రీ 579, టి. నవీన్ 576, ఎస్‌డీ రెహాన్ 567, ఎన్. నిరూప్ 566, పి. రుక్సానా 564, సీహెచ్ ప్రణయ సాయి 563, డి. అఖిల 556, కె. హిమబిందు 553, పిఎ. జెన్నీఫర్ 552, బి. జ్యోతిర్మయి 552 మార్కులు సాధించారన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సమిష్టి కృషి ద్వారా ఈ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్‌మోహన్, జనార్ధన్, శివ, ఖాదర్‌బాషా, డానియల్, రవి తదితరులు ఉన్నారు.

## గడపగడపకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమం



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేదస్సులో నుంచి వెలువడిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, దీని వలన ప్రజలకు ప్రభుత్వం ద్వారా ఏ మేర లబ్ది పొందిందో తెలుసుకునేందుకు వీలు కలిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ డీసీఎన్ నగర్, వాగుమిట్ట, తదితర ప్రాంతాల్లో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 59 సచివాలయాల పరిధిలో మొత్తం 69348 గడపలు తిరగడం జరిగిందన్నారు. తద్వారా ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వం ఎన్ని లక్షల మేర లబ్ది అందించిందో తెలుసుకునేందుకు వీలు కలిగిందన్నారు. గత ప్రభుత్వాలు ఏ పథకం కావాలన్నా లబ్దిదారులు జన్మభూమి కమిటీలకు ముట్టచెప్పనిదే మంజూరు అయ్యే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అర్హత కలిగి ఉంటే పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా లబ్దిదారుల ఇంటికే పథకాలు అందుతున్నాయన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి లబ్దిదారుల ఇంటికే పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ప్రతిపాక్షాలు ఎన్ని విమర్శలు చేసినా మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మానిఫెస్టోలో చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా అమలు చేసిన ఘనత తమదేనన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షనాయకులు ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలడం మానుకోవాలని హితవు చెప్పారు. ఊరి పొలిమేర నుంచి పూలవర్షంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ షాజహాన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు వెంకటేశ్వర్లురెడ్డి, జగదీష్, ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## గీతాంజలిలో ప్రశాంతంగా నీట్ పరీక్షలు



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఈ పరీక్షకు 936 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. అయితే ఆదివారం నిర్వహించిన ఈ పరీక్షకు 920 మంఇ మాత్రమే హాజరు కావడం జరిగింది. 16 మంది గైర్హాజరు అయ్యారని పరీక్షల కోఆర్డినేటర్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష హాల్‌కు వెళ్లే విద్యార్థులను నిశితంగా పరిశీలించి అనుమతించారు.

## విద్యార్థినికి బెంగుళూరు లయన్స్ క్లబ్ ప్రోత్సాహం



**కోవూరు, మే 7 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని మొబీనా సుల్తాన్ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించి 586 మార్కులు సాధించడం పట్ల కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆ బాలికను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బెంగుళూరుకు చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ బెంగుళూరు ఈస్ట్ కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మన్మోహన్‌రెడ్డి ఆ విద్యార్థినికి రూ. 50 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగిస్తూ ఇంటర్‌మీడియట్‌లో కూడా రాష్ట్రస్థాయిలో మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

## అపస్మా ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**ఆత్మకూరు,మే7ప్రభాతవార్త:** ఆత్మకూరులో అపస్మా ప్రవేటు స్కూల్స్ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలకు ఆత్మీయ సన్మానం చేశారు. ఎమ్మెల్సీగా చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలకు చేస్తున్న సేవలను పలువురు అపస్మా నాయకులు వివరించారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి లాంటి మంచి వ్యక్తి టీచర్లకు అండగా ఉండడం మన అదృష్టమన్నారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ , ప్రవేటు ఉపాధ్యాయులకు అండగా సేవలందించడం సంతోషకరమన్నారు. ఇప్పటికే ప్రభుత్వ సహకారంసమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఉపాధ్యాయులు తనపై చూపుతున్న ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్నారు. అనంతరంఅపస్మా నాయకులు , ఉపాధ్యాయులు ఎమ్మెల్సీలుచంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డిలను ఘనంగా సన్మానించారు.

## పెళ్ళి కానుకను రద్దు చేసిన వైసీపీ



**నెల్లూరు మే 7, ప్రభాతవార్త-వైద్యం** చంద్రబాబునాయుడు హయాంలో ఆర్థికంగా వెనుకబడిన పేదింటి ఆడబిడ్డలు పెళ్ళిళ్ళు చేసుకునేందుకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన పెళ్ళికానుక పథకాన్ని జగన్ రద్దు చేసి ఆ ఆబిడ్డల తల్లిదండ్రుల ఉసురు తీస్తున్నాడని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి విమర్శించారు. ఆదివారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఆమె విలేఖరులతో మాట్లాడారు. పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళి సమయంలో ఆర్థికంగా సహాయాన్ని అందించేందుకు 2018 ఏప్రిల్‌లో చంద్రన్న పెళ్ళికానుక, దుల్హన్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. 2018-19 ఏడాదిలలో వివాహం చేసుకున్న జంటలకు ఎటువంటి నిబంధనలు లేకుండా నేరు పెళ్ళిపందిరిలోనే 83వేల జంటలకు పెళ్ళి కానుకను అందించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెళ్ళై పిల్లలు పుట్టిన తరువాత కూడా ఆ కానుకను అందించకుండా పూర్తిగా ఆ పథకాన్నే జగన్ రద్దు చేశాడని పనబాక మండిపడ్డారు. 2019లో ఆ పథకాన్ని వైఎస్సార్ పెళ్ళి కానుకగా మార్చి, దానికి రూ.750కోట్లు బడ్జెట్లో కేటాయించి జీవో నంబరు 105ను కూడా జారీ చేయడం జరిగిందని, 2019-20కిగాను 60 వేలమంది ధరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆమె వెల్లడించారు. ఈ పథకం పొందాలంటే అమ్మాయి, అబ్బాయి టెన్త్‌పాస్ అవ్వాలని నిబంధనలు పెట్టి ఆ పథకాన్ని పూర్తిగా జగన్ నీరు కార్చాడన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యి 5కోట్లమందిని పాలించేవారికి ఎటువంటి నిబంధనలు లేవని, పేదవాడికి ఇచ్చే లక్ష కోసం లక్ష నిబంధనలు పెట్టడం దుర్మార్గమన్నారు. కరెంటుకు పెళ్ళికానుకకి సంబంధం ఏమిటని భూలక్ష్మి ప్రశ్నించారు. వైసీపీ పెట్టిన పెళ్ళికానుకు నిబంధనలు పక్కనపెట్టి పేదింటి బిడ్డలకు ఈ నాలుగేళ్ళలో అర్హులైన వారికి వైఎస్సార్ కళ్యాణమస్తును అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఘనంగా గంధమహోత్సవం



**అనంతసాగరం,మే7ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల లో శ్రీశ్రీశ్రీహజరత్ సయ్యద్ మౌలాలి సాహెబ్ 15వ గంధమహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి మండల టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన్ను కార్య నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన దర్గాలో మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి మండల తెలుగుయువత అధ్యక్షుడు చల్లా నరసారెడ్డి, పార్ధసారధినాయుడు, సాంబయ్య నాయుడు, వల్లూరు శ్రీనివాసులునాయుడు, కత్తి పెంచలయ్య, నారాయణ, నాగరత్నం, కార్యనిర్వాహకులు సయ్యద్ శోభ రెహమాన్, పెద్ద కాలేషా పాల్గొన్నారు.

## హైలెవల్ కెనాల్ నిర్వాసితులను ఆదుకుంటాం



**మర్రిపాడు,మే7ప్రభాతవార్త:** హైలెవల్ కెనాల్ నిర్మాణంలో భూములు, స్థలాలు కోల్పోయి పరిహారం, ఇతర సమస్యలు తెలుపుతున్న గ్రామస్తులందరిసమస్యలను పరిష్కరించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిపేర్కొన్నారు. ఆదివారం మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను స్థానిక నాయకులు , ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతించారు. అనంతరం గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. హైలెవల్ కెనాల్ నిర్మాణంలో తమ పొలాలు, స్థలాలు ముంపుకు గురవుతున్నాయని, ఏళ్ళు గడుస్తున్నా ఇంతవరకు పరిహారం అందలేదన్నారు. రెవెన్యూ కిరార్డుల్లో తమ పేర్లు కాకుండా వేరే పేర్లు నమోదయ్యాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. వచ్చే నెలలో స్పెషల్ కలెక్టర్‌తో కలసి గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలన్నింటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మర్రిపాడు మండలంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ గ్రామ ప్రనజలను సాధ్యమైనంత త్వరగా వేరే ప్రాంతానికి తరలించి వారికి అవసరమై మౌళిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## వేదగిరిలో అన్నదానం చేసిన నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు సిటీ,మే7,ప్రభాతవార్త** శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు,వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జునయాదవ్ తెలిపారు.బ్రహోత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు.ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్‌మాట్లాడుతూ బ్రహోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన గరు డసేవ,పూలంగిసేవ,కళ్యాణం,రథోత్సవం రోజునఅంబలి పంపిణీ,అన్నదాన కార్యక్రమాలు చేప ట్టామ న్నారు.సుమారు 7దశాబ్ధాలుగా తమ పూర్వీకుల నుంచిసంప్రదాయంగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో బ్రహోత్సవాలు నభూతో న భవిష్యత్తు అన్న రీతిలో నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.భక్తులకుఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. భారీసంఖ్యలో భక్తులు ,నా యకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన వంశీ కృష్ణ



**వెంకటాచలం మే 7 ప్రభాతవార్త** పది ఫలితాల్లో మండలంలోని 589 మార్కులు సాదించి మండలంలో మెదటి స్దానంలో నిలిచాడు .జం గాలపల్లి గ్రామానికి చెందిన గుమ్మా వంశీ కృష్ణ వెంకటాచలంలోని స్వంర్ణభారత్ విద్యా మందిరంలో స్కూల్‌లో పదోవ తరగతి చదువుతున్నాడు ,వెంకటాచలం మండలంలో మెదటి స్దానంలో నిలివడంతో స్వర్ణభారత్ విద్యా మందిర పాఠశాల ప్రదానోపాద్యాయలు,శిబ్బంది వంశీ కృష్ణను అబీనందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**ఉలవపాడు,మే7,ప్రభాతవార్త** కరేడు పంచాయతీ పరిధిలోని టెంకాయచెట్లపాలెం గ్రామంలో విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందాడు.ఉలవపాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టెంకా యచెట్ల పాలెం గ్రామానికి చెందిన కోటంగిరి చిన్నకోట య్య(52)ఆదివారం ఉదయం స్నానం చేయడానికి తన ఇంటిలోని నీళ్లమోటర్ ఆన్ చేయగా ఆది ఆన్‌కాలేదు.ఏమైందోచుద్దామని విద్యుత్ వైర్లను చెక్ చేస్తుండగా వైర్ల మధ్యలో ఉన్న జాయింట్ తన చేతికి తగిలి పడిపోవడం జరిగింది .హుటాహుటిన ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు దృవీకరించారు.ఈ మేరకు ఉలవపాడు ఎస్సై త్యాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.